www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# ప్రజా విశ్వంభర
అక్షరం సాక్షిగా..
గురువారం
23-04-2026
RNI No : TGTEL/25/A1676
సంపుటి : 01 | సంచిక : 281 | పేజీలు : 12 | వెల : 5/-
తెలంగాణ / ఆంధ్రప్రదేశ్


డా॥ కాచం సత్యనారాయణ CMD

## హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ గోబెల్స్ ప్రచారం పటాపంచలు

- ఈ తీర్పు ద్వారా కాంగ్రెస్ కుట్రలు కూలిపోయాయి
- తెలంగాణ ప్రజలు గెలిచారు
- భూమిపై గోదావరి పారినన్ని రోజులు కేసీఆర్ చరిత్రను ఎవరూ చెరపలేరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేసిన ఘోరాతి, ఘోరమైన గోబెల్స్ ప్రచారం హైకోర్టు తీర్పుతో పటాపంచలైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నిజం నిలకడ మీద తేలుతుందనే నానుడిని ఈ తీర్పుతో హైకోర్టు మరోసారి నిరూపించిందని పేర్కొన్నారు. ఈ తీర్పునిచ్చిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కేసీఆర్‌పై దుష్ప్రచారం చేసిన వారి చెంప చెళ్లుమనిపించేలా హైకోర్టు తీర్పు వచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై బుధవారం హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ తీర్పు ద్వారా కూలింది కాళేశ్వరం కాదని, కాంగ్రెస్ చేసిన కుట్రలు అని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పుతో ఈరోజు గెలిచింది తెలంగాణ ప్రజలు, రైతులు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కృషి చేసిన ఇంజినీర్లు అన్నారు. మూడేళ్లుగా.. మిగతా2లో...

## కదలని ప్రగతి చక్రం

- డిపోలకే పరిమితమైన 10 వేల బస్సులు
- ఆర్టీసీ కార్మికుల సమ్మె నేపథ్యంలో మూతపడ్డ బస్టాండ్లు
- అందినకాడిన దోచుకున్న ప్రైవేట్ క్యాబ్‌లు, ఆటోలు
- డిమాండ్లు పరిష్కరించాల్సిందే అంటున్న ఆర్టీసీ జేఏసీ



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులు సమ్మె సైరన్ మోగించారు. ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేయాలనే డిమాండ్ సహా మొత్తం 32 డిమాండ్లను సామరస్యంగా పరిష్కరించుకునేందుకు కార్మిక సంఘాల జేఏసీతో ప్రభుత్వం, సంస్థ యాజమాన్యం జరిపిన చర్చలు విఫలం అయ్యాయి. దీనితో మంగళవారం అర్ధరాత్రి తొలిషిఫ్ట్ నుంచే సమ్మె మొదలయింది. ఫలితంగా అర్ధరాత్రి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ బస్సులు నిలిచిపోయాయి. బుధవారం తెల్లవారుజాము నుంచే ఆర్టీసీ కార్మికులు డిపోల ఎదుట నిరసన ప్రదర్శనలు జరిపారు. సమ్మె నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపైనా ప్రభుత్వం దృష్టిసారించింది. రద్దీ మార్గాల్లో అద్దె బస్సులు నడపాలని, ప్రైవేటు వాహనాలు అధిక ధరలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలే నెరవేర్చండి

ఆర్టీసి కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటి (జేఏసీ) చేసిన డిమాండ్ లను పరిశీలించేందుకు,ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల గడువు కావాలని, అప్పటివరకు సమ్మె వాయిదా వేయాలని చర్చల సమయంలో సంస్థ అధికారులు కోరారు.దీనికి కార్మిక నేతలు అంగీకరించలేదు. ఫలితంగా ఆర్టీసీ జేఏసీ చర్చలు విఫలమయ్యాయని, సమ్మెలోకి వెళ్తున్నామని రాత్రి 9 గంటల తర్వాత జెఏసి నేతలు ప్రకటించారు. "ప్రభుత్వం ముందు.. మిగతా2లో...

## పెట్టుబడి ఒప్పందాలు వేగంగా అమల్లోకి రావాలి

- ఒప్పందాల అమలుకు ఉన్న ఆటంకాలను తక్షణమే తొలగించాలి
- రియల్ టైం డాష్ బోర్డు ద్వారా పర్యవేక్షించాలి
- ఐటీ టవర్లను సద్వినియోగం చేయాలి
- పెట్టుబడులపై సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

2



## కాళేశ్వరం కేసులో..
# కేసీఆర్‌కు బిగ్ రిలీఫ్



### హరీష్ రావుకూ తొలగిన అడ్డంకులు
### ఐఏఎస్ అధికారులు స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషికీ ఊరట
### పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సమర్థించిన న్యాయస్థానం

- కమిషన్ ఇచ్చిన నివేదిక వ్యతిరేకించిన న్యాయస్థానం
- ఆ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశం
- హైకోర్టు తీర్పుపై బీఆర్ఓస్ శ్రేణుల హర్షం

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. కాళేశ్వరం కమిషన్ నివేదిక విషయంలో కేసీఆర్, హరీష్ రావులపై కమిషన్ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దంటూ న్యాయస్థానం ఆదేశించింది. పీసీఘోష్ కమిషన్ నివేదికకు వ్యతిరేకంగా దాఖలపైన పిటిషన్లను విచారించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేషన్ కుమార్, జస్టిస్ జీఎం మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం తుది తీర్పు వెలువరించింది.కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో అవకతవకలను విచారించడానికి పీసీ ఘోష్ కమిషన్ ఏర్పాటును సమర్థించిన న్యాయస్థానం.. కమిషన్ ఇచ్చిన నివేదిక వ్యతిరేకించింది. ఆ నివేదిక ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. విచారణ సమయంలో పీసీ ఘోష్ కమిషన్ ఎటువంటి నిబంధనలు పాటించలేదని, కావున ఆ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం సమంజసం కాదని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సెక్షన్ 8 కింద నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేయడం సరికాదని హైకోర్టు ధర్మాసనం అభిప్రాయపడింది. న్యాయస్థానం తీర్పుతో కేసీఆర్, హరీష్ రావులతో పాటు ఐఏఎస్ అధికారులు స్మిత సబర్వాల్, ఎస్‌కే జోషికీ కూడా ఈ అంశంలో భారీ ఊరట లభించింది. విచారణలో భాగంగా పిటిషనర్లు తమ వాదనలను కమిషన్ పరిగణలోకి తీసుకోలేదని తెలిపారు. ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించబడ్డాయని పేర్కొన్నారు. ప్రభుత్వం తరఫున ప్రజాప్రయోజనాల దృష్ట్యా కమిషన్‌ను ఏర్పాటు చేశామని వాదించారు. రికార్డుల ఆధారంగానే నివేదిక సమర్పించబడిందని, సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చి విచారణ నిర్వహించామని కోర్టుకు వివరించారు. వాదనలు ముగిసిన తర్వాత ధర్మాసనం మార్చి 12న తీర్పును రిజర్వ్ చేసింది. మొదట ఏప్రిల్ 8న తీర్పు వెలువరించాలని భావించినప్పటికీ, అనంతరం నేటికి వాయిదా పడింది. తాజా తీర్పులో జీవో నంబర్ 6ను హైకోర్టు సమర్థించింది. అయితే కమిషన్ నివేదికను అసెంబ్లీలో చర్చకు ముందే మీడియాకు విడుదల చేయడాన్ని తప్పుబట్టింది. అలాగే ఆ నివేదిక ఆధారంగా పిటిషనర్లపై చర్యలు తీసుకోవద్దని స్పష్టం చేసింది. ఇదే సమయంలో కమిషన్ నివేదికను ఆధారంగా చేసుకుని సీబీఐ దర్యాప్తు కూడా చేయరాదని కోర్టు పేర్కొన్నట్టు సమాచారం.తీర్పు అనంతరం కేసీఆర్ తరఫు న్యాయవాది గండ్రమోహన్ రావు స్పందిస్తూ, ఈ నిర్ణయంతో కేసీఆర్‌కు ఊరట లభించిందని.. మిగతా2లో...

## కాళేశ్వరంపై హైకోర్టు తీర్పు ఆటంకం కాదు

- రెండు పిల్లర్లు కుంగిపోవడం కళ్లకు కనిపించడం లేదా?
- కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిటీ ఒక్కటే నివేదిక ఇవ్వలేదు
- విజిలెన్స్ కమిషన్, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదించింది
- హైకోర్టు తీర్పుపై ప్రొ.కోదండరామ్ కీలక వ్యాఖ్యలు



2

## కాళేశ్వరం విషయంలో రేవంత్ ఫెయిల్

- బీఆర్ఎస్‌ను,కేసీఆర్‌ను కాపాడుకోవడం కోసమే తప్పుడు రిపోర్ట్
- ఈ తీర్పు ప్రభుత్వ నిర్లక్ష్యం, అసమర్థతకు నిదర్శనం
- రెండున్నరేళ్లలో ఒక్క అవినీతిపై సమగ్ర దర్యాప్తు జరగలేదు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య 'డూప్ ఫైటింగ్'
- హైకోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలి
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

2



## రాష్ట్రంలో 98,000 కోట్లతో.. రహదారుల నిర్మాణం

- 2028 కల్లా తెలంగాణలో దేశంలోనే అత్యుత్తమ రోడ్ల నిర్మాణమే లక్ష్యం
- నవంబర్ లో హైటెక్స్ లో ఇండియన్ రోడ్ కాంగ్రెస్
- రాష్ట్రంలో రహదారుల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :** ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే కనీ, విని ఎరగని విధంగా రాష్ట్రంలో 98,000 కోట్ల విలువైన రహదారుల నిర్మాణం, అభివృద్ధి పనులు చేపడుతున్నాం అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని, వేగంగా పనులు పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు. 2028 చివరి నాటికి రోడ్ల నిర్మాణంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టినట్టు మంత్రులు తెలిపారు. దేశంతో పాటు, ప్రపంచం నలుమూలల నుంచి రోడ్డు కాంట్రాక్టర్లు, బిల్డర్లు హాజరయ్యే ప్రతిష్టాత్మక ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ సమావేశం 2026 నవంబర్ లో హైదరాబాదులోని హైటెక్స్ లో నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు విజయవంతం అయ్యాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఎంపీగా, కేంద్రమంత్రి గడ్కరీ తో.. మిగతా2లో...

## ఎన్ని కుట్రలు జరిగినా ధర్మమే గెలిచింది

- ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ సూత్రాలను విస్మరణ
- వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించేలా కమిషన్ వ్యవహరించింది
- హైకోర్టు తీర్పుతో కాంగ్రెస్ రాజకీయ కుట్రలు బట్టబయలయ్యాయి
- ముమ్మాటికీ కాళేశ్వరం తెలంగాణకు ప్రాణేశ్వరం
- హైకోర్టు తీర్పు అనంతరం మాజీ మంత్రి హరీష్ రావు

**విశ్వంభర, హైదరాబాద్ బ్యూరో:** కాళేశ్వరం కమిషన్ అంశంలో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి హరీష్ రావు స్పందించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ధర్మమే గెలిచిందని అన్నారు. ధర్మానికి పరాజయం లేదన్న అంశాన్ని హైకోర్టు తీర్పు మరోసారి స్పష్టం చేసిందని వ్యాఖ్యానించారు. న్యాయస్థానాల్లో ధర్మమే గెలుస్తుందనడానికి ఈ తీర్పు మరో ఉదాహరణ అని అన్నారు. ఈ మేరకు హరీష్ రావు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. అందులో పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని ఆయన స్వాగతించారు. "ప్రాథమిక హక్కులు, సహజ న్యాయ.. మిగతా3లో...



## పెళ్లికి వెళ్లి వస్తూ ముగ్గురు దుర్మరణం

- అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టిన కారు
- బైక్‌పై ఉన్న ముగ్గురు అక్కడికక్కడే మృతి
- నల్లగొండ జిల్లా గుర్రంపోడులో ఘటన
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**విశ్వంభర, నల్లగొండ :** గుర్రంపోడు మండల పరిధిలో బుధవారం సాయంత్రం పెను ప్రమాదం చోటుచేసుకుంది. అతివేగం, అజాగ్రత్త ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను బలి తీసుకోగా, మరో ముగ్గురు ఆసుపత్రి పాలయ్యారు. వద్దిరెడ్డిగూడెం గ్రామ శివారులో కారు, మోటార్ సైకిల్ బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. నల్లగొండలో జరిగిన ఓ పెళ్లికి హాజరై, దేవరకొండ వైపు వెళ్తున్న కియా సెల్టోస్ కారు (TS 05 FP 2277), వద్దిరెడ్డిగూడెం శివారులో అతివేగంగా వచ్చి ఎదురుగా స్ప్లెండర్ బైక్‌ను (TS 05 EV 2192) బలంగా ఢీ కొట్టింది. మిగతా2లో...



## నాణ్యతే 'లక్ష్యం'.. ప్రగతే 'పథం'

- రూ. 6.50 కోట్లతో బీటీ రోడ్డు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన
- వర్షా కాలం లోపే నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- ఏదులాపురం మున్సిపాలిటీకి రూ. 16.70 కోట్లతో అభివృద్ధి పనులు
- త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ



2

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

- యువజన క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి
- ఉద్యోగ మేళాలు క్రీడా కార్యక్రమాలు
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రులు శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి

**విశ్వంభర, హైదరాబాద్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు యువజన క్రీడ వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్ బాబు రాష్ట్ర యువజన సర్వీసులు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరిలు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యువజన క్రీడోత్సవాల సందర్భంగా క్రీడా శాఖ రూపొందించిన పోస్టర్ ను బుధవారం ఉదయం మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రులుశ్రీధర్ బాబు.. మిగతా2లో...

